

ఇసుక రీచ్‌ల్లో అధికారుల తనిఖీలు

రాజమహేంద్రవరం : రాజమహేంద్రవరం అర్బన్‌లో గల పలు ఇసుక రీచ్‌లను జిల్లా స్థాయి ఇసుక టాస్క్ ఫోర్స్ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. నూతన ఇసుక విధానం–2024 ప్రకారం జలవనరుల శాఖ అనుమతించిన బోట్స్ మెన్ సొసైటీలు కాకుండా, ఇతర బోట్స్ మెన్ సొసైటీలు అనధికారికంగా ఉంచిన ఇసుక నిల్వలను గుర్తించామని జిల్లా మైన్స్, జియాలజీ సహాయ సంచాలకులు డి.ఫణిభూషణ్‌రెడ్డి తెలిపారు. తనిఖీ సమయంలో కోటిలింగాల ఇసుక ర్యాంపుకు దక్షిణ దిశలో గోదావరికి అనుకుని నిల్వ చేసి రెండు ఇసుక గుట్టలను గుర్తించాం. 905 మెట్రిక్ టన్నులు ఇసుకగా ఉంది. ర్యాంపునకు ఉత్తర దిశలో నిల్వ చేసిన మూడు ఇసుక గుట్టలను గుర్తించి ఇసుక పరిమాణం లెక్కించగా 210 మెట్రిక్ టన్నులుగా ఉంది. మొత్తం అక్రమంగా ఉన్న 1,115 మెట్రిక్ టన్నుల ఇసుకను స్వాధీనం చేసుకుని వీఆర్‌ఒకు అప్పగించామన్నారు.

సిద్ధాంతాలతో వంద శాతం స్ట్రైక్ రేట్

జనసేన ఆవిర్భావ సభలో పవన్‌కళ్యాణ్

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి, పిఠాపురం

ఎన్నికల్లో వంద శాతం స్ట్రైక్ రేట్ సాధించామంటే జనసేన సిద్ధాంతాలే కారణమని, అందువల్లే ఈ ఘన విజయం అందిందని జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ అన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం మండలం చిత్రాడలో నిర్వహించిన జనసేన ఆవిర్భావ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.

11 ఏళ్లుగా దశాబ్ద కాలంగా పార్టీని నడిపి ఓడినా అడుగులు ముందుకు వేశామని, అధికారం కోసం కాకుండా మార్పు కోసం రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. 2014లో జనసేన పార్టీని స్థాపించామన్నారు. 2018 పోరాట యాత్ర చేశామన్నారు. ఓటమి భయం లేదు కాబట్టే 2019లో పోటీ చేశామన్నారు. ఓడినా అడుగును ముందుకే వేశామన్నారు. మనం నిలదొక్కుకోవడమే కాకుండా టిడిపిని కూడా నిలబెట్టామన్నారు. 2019లో ఓడిపోయినప్పుడు హేళన చేసిన వారికి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పామన్నారు. అసెంబ్లీలో 21 మంది ఎంఎల్‌ఎలు, పార్లమెంట్‌లో రెండు ఎంపీ సీట్లతో అడుగుపెట్టామన్నారు. దేశమంతా తిరిగి చూసేలాగా 100 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించి కూటమి ప్రభుత్వాన్ని నిలబెట్టామన్నారు.

జనసేన జన్మస్థలం తెలంగాణ, కర్మస్థలం ఆంధ్ర అయ్యిందన్నారు. జనసేన వీర మహిళలు,ఉడతమయిటు పోరాట స్ఫూర్తిని మర్చిపోలేను వారికి రుణపడి ఉంటాను. తనను ఆదరించిన తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర ప్రజలకు వారి వారి ప్రాంతీయ భాషల్లో కృతజ్ఞతలు తెలిపారు. దేశ ప్రజలకు జనసేన పార్టీ తరుపున హిందీలో హోలీ శుభాకాంక్షలు తెలిపారు. తన మాట వినసందుకే 150 సీట్లున్న పార్టీ పోయిందని చమత్కరించారు. జనసైనికులే తన కుటుంబం అన్నారు. 2003లో తన తల్లిదండ్రులకు ఒకరోజు రాజకీయాల్లోకి వెళతానని చెప్పానన్నారు. అది వారికి నచ్చలేదన్నారు. తను సినిమాలను దృష్టిలో పెట్టుకుని ఎదగలేదని సమాజాన్ని, దేశాన్ని దృష్టిలో పెట్టుకొని ఎదిగానని తెలిపారు. తనకు సినిమా ఒక ఉపకరణం మాత్రమేనని అన్నారు. తనకు వెన్నంటి నిలిచిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీపతిరాముడుని ఈ సందర్భంగా సత్కరించారు. 450 మంది జనసైనికులు చనిపోయా రన్నారు. వారందరికి పార్టీ తరుపున ఆదుకున్నామన్నారు. గద్దర్‌తో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. సగటు మధ్యతరగతి మనిషిగా బతకాలన్నదే తన కోరిక అన్నారు.ఈ సభ వేదిక కోసం కష్టపడిన పోలీసుశాఖ సిబ్బందికి ముందుగా ధన్యవాదాలు తెలిపారు.నాయకులు, కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు, ఆవిర్భావ దినోత్సవాన్ని ముందుండి నడిపిన మంత్రి నాదెండ్ల మనోహర్ కు కతజ్ఞతలు తెలిపారు.

అంతకు ముందు పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ 11 ఏళ్లుగా ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నామన్నారు. సమయం, సందర్భం లేకుండా మన నాయకుడిని అనేక సందర్భాల్లో ఇబ్బంది పెట్టిన రోజులను మర్చిపోలేమన్నారు. జనసేన పార్టీ ఎదగడానికి సైనికులు ఎంతో కష్టపడ్డారన్నారు. 12.32 లక్షల మంది క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నారంటే 11 ఏళ్లుగా పవన్‌కళ్యాణ్ ఎంత కృషి చేశారో తెలుసుకోవాలన్నారు. పంచాయతీరాజ్ శాఖలో 3,300 కిలోమీటర్ల సిమెంట్ రోడ్ల నిర్మాణం కోసం ఒక అద్భుతమైన కార్యక్రమం చేశామన్నారు. దొక్కా సీతమ్మ స్ఫూర్తిని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్కరికి పవన్ కళ్యాణ్ అందించారన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి తరుపున పోటీ చేసిన వారందరూ విజయం సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పేదవాని కంటిలోని తుడిచేవాడే పవన్ కళ్యాణ్ అని పేర్కొన్నారు. ఈ సభను విజయవంతం చేసిన నాదెండ్ల మనోహర్, నాగబాబులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఒక మహానగరం రాత్రికి రాత్రి నిర్మించబడదు. సమయోచిత నిర్ణయాలు, అలుపెరుగని సాహసాలు వీటి ద్వారానే సాధ్యపడతాయన్నారు.11 ఏళ్ల పాటు ఆయన నిర్విరామంగా కృషి చేశారన్నారు. తాను మంత్రిగా కీలక శాఖలు ఉన్నాయంటే దానికి పవన్ కళ్యాణ్ కారణమన్నారు.

పవన్‌కళ్యాణ్ సోదరుడు నాగబాబు మాట్లాడారు. నాయకులు మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. నోటి దురుసున్న నేతల ప్రతిష్ఠ హోదా కూడా దిగజారేదన్నారు. తర్వాత అధికారం మాదే అంటూ జగన్ కలలు కంటున్నారన్నారు. మరో 20 ఏళ్ల జగన్ కలలు కంటూనే ఉండాలని తన సలహాగా చెప్పారు. ప్రజల బాగోగులు చూసే వ్యక్తి పవన్‌కళ్యాణ్ అన్నారు. ఆయన అడగకుండానే వరాలు ఇస్తారన్నారు. ఎంఎల్‌సి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

బైక్ లపై విన్యాసాలు

జనసేన ఆవిర్భావ జయకేతనం సభకు వచ్చిన యువకులు బైకులపై విన్యాసాలు చేస్తూ కేరింతలు కొట్టారు. జాతీయ రహదారిపై మితిమీరిన వేగంతో తిరుగుతూ హల్‌చల్ చేశారు. ఒకే బైకుపై ముగ్గురు, నలుగురు యువకులు ఎక్కి విన్యాసాలు చేశారు.

పోలీసులతో వాగ్వాదం

సభకు వివిధ ప్రాంతాల నుంచి భారీగా జనం తరలి వచ్చారు. పోలీసులు పాసులు తనిఖీ చేసి లోపలికి పంపే ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో అక్కడికి భారీగా చేరుకున్న జనసైనికులు ఒక్కసారిగా సభ ప్రాంగణంలోకి వెళ్లేందుకు ప్రయత్నించడంతో జన సైనికులకు, పోలీసులు వాగ్వాదం చోటు చేసుకుంది.



సభకు హాజరైన జనసైనికులు, (ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న పవన్‌కళ్యాణ్)

ప్రయాణికునిపై దాడి

216వ నెంబర్ జాతీయ రహదారికి ఒక పక్కనే వాహనాల్ని పార్కింగ్ చేశారు. దీంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. ట్రాఫిక్ చిక్కుకున్న ఒక ద్విచక్రవాహన చోదకునిపై జనసేన కార్యకర్త కర్రతో దాడి చేశాడు. అడ్డుగా ఉన్న వాహనాన్ని తీయాలని కోరినందుకు ఉద్రేకంతో జనసేన కార్యకర్త ఈ దాడికి దిగాడు. తోటివారు కలుగజేసుకుని అడ్డుకున్నారు.


జనసేన జెండా కర్రతో ప్రయాణికునిపై దాడి చేస్తున్న జనసైనికుడు


నిరసన తెలుపుతున్న కేంద్ర కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలి

కార్మికుల అక్రమ తొలగింపులు ఆపాలి
శ్యామలా సెంటర్ వద్ద కార్మిక సంఘాల ధర్నా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని, కార్మికుల అక్రమ తొలగింపులు ఆపాలని, దొడ్డి దారిన ప్రయివేటీకరణ యత్నాలను విరమించుకోవాలంటూ కేంద్ర కార్మిక సంఘాలు శుక్రవారం రాజమహేంద్రవరం శ్యామల సెంటర్ వద్ద కేంద్ర కార్మిక సంఘాలు ధర్నా నిర్వహించాయి. సిఐటియు, ఐఎఫ్‌టియు, ఎఐసిసిటియు, యువజన, విద్యార్థి సంఘాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ఎస్.మూర్తి, ఎఐసిసిటియు నాయకులు నల్ల రామారావు, సిపిఐఎం ఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కిరణ్ కుమార్ మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను నిలుపుదల చేశామని కేంద్ర ప్రభుత్వం పైకి ప్రకటనలు ఇచ్చి, దొడ్డి దారిన మాత్రం ప్రయివేటీకరణ పనులను వేగవంతం చేసిందన్నారు. ఇది చాలా దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌కి ప్యాకేజీ ప్రకటించిందన్నారు. ఆ ప్రకటించిన ప్యాకేజీ నుంచి కార్మికులకు జీతాలు చెల్లించాలన్నారు. ఏళ్ల తరబడి విశాఖ స్టీల్ ప్లాంట్‌కి సొంత గనులు కేటాయించకుండా కాలయాపన చేస్తుందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు 1,500 మందిని నిలుపుదల చేసినట్టు వార్తలు వస్తున్నాయని, తక్షణమే వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరన ఆపాలని సంవత్సరాల తరబడి కార్మికుల పోరాడుతున్నా కేంద్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం తగదన్నారు. రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ విషయంలో నోరు మెదపాలన్నారు. సొంత గనులు కేటాయింపు విషయంలో చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. ప్లాంట్‌కు గనులు కేటాయించేలా కృషి చేయాలన్నారు. అవసరమైతే కార్మిక సంఘాలను, అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఒక ఉమ్మడి కార్యాచరణతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను నిలిపేవరకూ పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.పవన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జువ్వాల రాంబాబు, నగర కార్యదర్శి కర్రి రామకృష్ణ, సీనియర్ నాయకులు సావిత్రి, సిఐటియు నాయకులు పూర్ణిమరాజు, సోమేశ్వరరావు, పడాల రామకృష్ణ, సుబ్రహ్మణ్యం, సిపిఐ నగర కార్యదర్శి వి.కొండలరావు, ఎఐసిసిటియు నాయకులు దేవుడు బాబు, సప్ప రమణ, భద్రరావు, వ్యవసాయ సంఘం నాయకులు టి.నాగేశ్వరావు, ఐఎఫ్‌టియు నాయకులు చీకట్ల వెంకటేశ్వరావు, దినేష్ బాబు, డివైఎఫ్ఐ నాయకులు వి.రాంబాబు, టి.రాజేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజా, భాస్కర్, జోసెఫ్, పిడిఎస్‌యు నాయకులు భాను తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జిల్లాలో సోమవారం నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా పాఠశాల విద్యా శాఖాధికారి కంది వాసుదేవరావు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 134 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 1,100 ఇన్విజిలేటర్లను, పది ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. 12,791 మంది బాలురు, 11,972 మంది బాలికలు మొత్తం 24,763 రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారాన్నరు. అలాగే 591 మంది బాలురు, 369 మంది బాలికలు మొత్తం 960 మంది ప్రయివేటు విద్యార్థులు పరీక్ష రాస్తారన్నారు. ఈ ఏడాది జూన్ నుంచి ప్రణాళికా బద్ధంగా పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించామని తెలిపారు. తొమ్మిది రివిజన్ టెస్ట్‌లు, మూడు గ్రాండ్ టెస్ట్‌లు నిర్వహించామన్నారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల స్థాయిని పరీక్షిస్తూ, వెనుకబడిన విద్యార్థుల విషయంలో మరింత శ్రద్ధ తీసుకున్నామన్నారు. సెట్–1, సెట్–2 ప్రశ్న పత్రాలు, జవాబు పత్రాలు జిల్లాకు చేరాయన్నారు. వాటిని 22 పోలీస్ స్టేషన్‌లలో భద్రపరిచామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆరు సమస్యాత్మక పరీక్షా కేంద్రాలైన కడియపు లంక జడ్‌పిహెచ్‌ఎస్, పోతవరం, రాజుపాలెం, ధవళేశ్వరం, కొవ్వూరుల్లోని ఉన్నత పాఠశాలలు, భూపతిపాలెం ఎపి రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాలల్లో భద్రత కట్టుదిట్టం చేశామన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు కోసం అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేశామని తెలిపారు. వైద్య సిబ్బంది సైతం పరీక్ష కేంద్రాల వద్ద ఉంటారన్నారు.

మార్క్స్‌కు సిపిఎం నివాళి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కార్ల్ మార్క్స్‌కు సిపిఎం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. శ్యామల సెంటర్ సిపిఎం కార్యాలయంలో మార్క్స్ 142వ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. తొలుత మార్క్స్ చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు టిఎస్.ప్రకాష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి టి.అరుణ్ మాట్లాడారు. కార్ల్ మర్క్స్ కార్మిక వర్గానికి పోరాట ఆయుదాన్ని ఇచ్చారన్నారు. మార్క్స్, ఏంగెల్స్ ఇద్దరూ ప్రపంచ పెట్టుబడి దారీ వ్యవస్థను గడగడలాడించిన 'కమ్యూనిస్టు ప్రణాళిక' అనే గ్రంథాన్ని రూపొందించారని తెలిపారు. 'ప్రపంచ కార్మికులారా ఏకంకండి.. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప' అనే నినాదం నేడు కోట్లాది కార్మికులకు గొంతుకైందన్నారు. అలాంటి గొప్ప సిద్ధాంతాన్ని ఇచ్చిన కార్ల్ మార్క్స్ ప్రపంచంలో జరిగే అనేక పోరాటల్లో కనిపిస్తారన్నారు. అందుకే ఆయన మరణించి 142 ఏళ్లయినా ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజానీకం మార్క్స్‌కి ఇంకా నివాళులర్పిస్తున్నారని తెలిపారు. ఆయన సిద్ధాంతం ప్రపంచాన్ని ఎంత ప్రభావితం చేయగలిగిందో చెప్పడానికి ఇదే నిదర్శనమన్నారు. మార్క్స్ రాసిన 'క్యాపిటల్' గ్రంథాన్ని ప్రపంచంలో పెట్టుబడి దారీ వ్యవస్థ మొత్తం నిషేధించిందన్నారు. ఈ 'క్యాపిటల్' గ్రంథం ఒక్క వినాసకరం అని చెప్పిందన్నారు. కానీ ప్రపంచంలో అత్యధిక భాషలో ముద్రించిబడిన గ్రంథం ఏమైనా ఉంది అంటే అది మార్క్స్ రాసిన క్యాపిటల్ గ్రంథమేనన్నారు. అతి పెద్ద గ్రంథాలయం ఉన్న లండన్‌లో అనేక మంది యువత మార్క్స్ రాసిన ఈ గ్రంథాన్ని అధ్యాయనం చేస్తున్నారన్నారు. ప్రపంచంలో పెట్టుబడి దారీ విధానం ప్రజలకు మెరుగైన పరిస్థితి కాదు, పేదరికాన్ని మరింత పెంచే విధానం అని మార్క్స్ చెప్పిన సిద్ధాంతం నేడు వాస్తవంగా కనిపిస్తుందన్నారు. అందుకనే ప్రపంచానికి సోషలిజమే ప్రత్యామ్నాయంగా తప్ప మరొక్కటి కాదన్నారు. అమెరికాకు కొత్తగా ఎన్నికైన అధ్యకుడు ట్రంప్ విధానాలను పరిశీలిస్తే ప్రపంచీకరణ తప్పు అనేది తెలుస్తుందన్నారు. మార్క్స్ చెప్పినట్టు పెట్టుబడి దారీ వ్యవస్థ పతనం తప్పదన్నారు. సోషలిజం ఈ ప్రపంచానికి ప్రత్యామ్నాయం అన్నారు. సోషలిజం సాధించే పనిలో మార్క్స్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఆయన గ్రంథాలను అధ్యనం చేయాలన్నారు. యువతను, కార్మిక వర్గాన్నీ సోషలిజం వైపు నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి.సావిత్రి, పవన్, ఎస్ఎస్.మూర్తి, జువ్వల రాంబాబు, పూర్ణిమ రాజు, రాజేష్, రాజా, భాస్కర్, రాంబాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


మార్క్స్‌కు నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు



మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఐవి

ఘనంగా మహిళా దినోత్సవం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్థానిక ఎస్‌కెవిటి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్, ఐద్వా, శ్రామిక మహిళా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా వక్తృత్వం, వ్యాసరచన, ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం యుటిఎఫ్ సహాధ్యక్షురాలు ఎం.విజయగౌరీ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ముఖ్యవక్తగా పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. పురుషులతో సమానంగా మహిళలకు అన్ని రంగాల్లోనూ సమానంగా ప్రాతినిధ్యం కల్పించినప్పుడే దేశం నిజమైన అభివృద్ధి సాధిస్తుందన్నారు. హింస లేని సమాజం మహిళల హక్కు అన్నారు. మహిళలంతా చైతన్యంతో హక్కుల సాధనలో ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. మహిళా చైతన్య గీతాలు ఆలపించి ఉత్సాహపరిచారు. మహిళల అణిచవేతకు వ్యతిరేకంగా జరిగే పోరాటాల్లో అందరూ తప్పక పాల్గొనాలన్నారు. చరిత్రలో ప్రజా ఉద్యమాల ద్వారానే హక్కులు వచ్చాయన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా హక్కులు త్వరలోనే అన్ని రంగాల్లోనూ రావాలని ఆకాంక్షించారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణ్‌కుమారి మాట్లాడుతూ మహిళలు ఇంటా బయట అనేక పనులు సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారన్నారు. వారికి సమాజం, కుటుంబం సహకారాలు అందించాలన్నారు. వారి పనుల్లో తోడ్పాటు అందించడం అందరి బాధ్యత అని చెప్పారు. తదనంతరం పోటీలలో విజయం సాధించిన వారికి ఎంఎల్‌సి ఐవి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు ఈ.శ్రీమణి, ఎన్ భవాని, ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జరీనా, టి.తులసి సీనియర్ నాయకులు టి.సావిత్రి, అంగన్‌వాడీ జిల్లా కార్యదర్శి బేబిరాణి, ఆశా సంఘం నాయకురాలు నాగమణి, వెంకటలక్ష్మి, మహిళా ఉపాధ్యాయులు, ఆశాలు, అంగన్‌వాడీలు హాజరయ్యారు.

డ్రెయినేజీలు బాగోలేదు.. దోమల బెడద భరించలేకున్నాం...

సిపిఎం బృందం వద్ద సమస్యలను ఏకరువు పెట్టిన ప్రజలు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం ప్రతినిధి

డ్రెయినేజీలు బాగోలేదు.. దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.. కంటిపై కునుకు ఉండట్లేదు. ఎప్పుడు ఏ రోగం బారిన పడతామో తెలీదు అంటూ పలువురు సిపిఎం బృందం వద్ద సమస్యలను ఏకరువు పెట్టారు. రాజమహేంద్రవరం నగరం ఇన్నీసుపేటలో సిపిఎం ప్రజాచైతన్య యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ నాయకులు బి.పూర్ణిమరాజు మాట్లాడుతూ ప్రజలు అనేక సమస్యల్ని తమ దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. వీటిలో ప్రధానంగా గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాజమండ్రి నగరంలో సుమారు 20 వేల మందికి ఇళ్ల పట్టాలు (హామీ పత్రాలు) ఇచ్చిందన్నారు. నేటికీ వాటికి స్థలం చూపించలేదని తెలిపారు. వెంటనే హామీ పత్రాలు ఇచ్చిన వారికి స్థలం చూపించాలనానరు. వెలుగుబంద గ్రామంలో పట్టాలిచ్చి వారికి ఇల్లు ఇప్పించాలన్నారు. ఇళ్లు లేక చాలా మంది పేదలు ఇంకా అద్దెఇళ్లల్లోనే ఉండాల్సి వస్తుందన్నారు. వారంతా అద్దెభారాలతో సతమతమవు తున్నారాన్నరు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యుత్ బిల్లుల భారం తీవ్రంగా మోపుతుందని ప్రజల ఆవేదన వ్యక్తం చేశారు అని తెలిపారు. గత ప్రభుత్వం మోపిన ట్రూ ఆఫ్ చార్జీల బారాన్ని కూటమి ప్రభుత్వం కూడా కొనసాగిస్తుందని దీనివల్ల సగటున రూ.200 నుంచి రూ.500 ప్రతి కుటుంబానికి నెలకి అదనంగా భారం అవుతుందన్నారు. ఈ భారాన్ని తక్షణమే విరమించాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలన్నారు. సిపిఎం ప్రజా చైతన్య యాత్ర మార్చి 17 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ బృందంలో ప్రైవేట్ హాస్పిటల్స్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి ఎం.శ్రీనివాస్, ఐద్వా నాయకురాలు సుధ, డివైఎఫ్ఐ నాయకులు అశోక్, రాజేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


సిపిఎం బృందానికి సమస్యలను విన్నవిస్తున్న స్థానికులు

'పది' విద్యార్థులకు బస్సు ప్రయాణం ఉచితం

ప్రజాశక్తి- గోకవరం


గోకవరం మండలంలో ఉండే గ్రామాల్లో పరీక్షలకు రాసే పదో తరగతి విద్యార్థులకు ఆర్‌టిసిలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు గోకవరం ఆర్‌టిసి డిపో మేనేజర్ రామన్న దొర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17 నుంచి 31వ తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతాయన్నారు. విద్యార్థులు తమ పరీక్ష హాల్ టికెట్లు చూపించి బస్సులో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని ఆయన తెలిపారు.

'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర' లక్ష్యాలను సాధించాలి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ పి.ప్రశాంతి పిలుపునిచ్చారు. శనివారం నుంచి ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం కోసం కార్యాచరణ, మార్గదర్శకాలను ఆయా శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను తప్పని సరిగా పాటించాలన్నారు. 2025 సంవత్సరంలో ప్రతి నెలా ఒక థీమ్‌తో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్ని ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. మార్చి నెలలో 'ఒకసారి వాడిన ప్లాస్టిక్‌ను నివారించండి.. పునర్వినియోగాన్ని ప్రోత్సహించండి' అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్తామన్నారు. నగరపాలక సంస్థ అధ్వర్యంలో, జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో శానిటేషన్ డ్రైవ్, సింగిల్ ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టడంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమాలను చేపట్టి తదుపరి జిల్లా పరిషత్ సమావేశానికి హజరు కావాలని అధికారులకి, నియోజక వర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులకు సూచించారు. ఆయా శాఖలకు కేటాయించిన ప్రాంతాల్లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంపై జిల్లా నోడల్ అధికారి అందించే రియల్ టైమ్ డేటాను స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ఛీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ పర్యవేక్షిస్తారన్నారు.

కార్టూన్ 'నిజం'



35 శాతం మధ్యంతర భృతి ఇవ్వాలి

ప్రజాశక్తి-నల్లజర్ల

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 35శాతం మధ్యంతర భృతి తక్షణమే ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. నల్లజర్ల జడ్‌పిహెచ్ పాఠశాలలో శుక్రవారం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పల్లా సత్యనారాయణమూర్తి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 12వ పిఆర్‌సి కమిషన్‌ను నియమించి, 35 శాతం మధ్యంతర భృతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రధాన కార్యదర్శి బండి సూర్యప్రకాశరావు కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. ఆయన మాట్లాడుతూ పిపిఒ ప్యూరిఫికేషన్ చేయాలని, 11 పిఆర్‌సి కన్సాలిడేటెడ్ స్టేట్‌మెంట్ విశ్రాంత ఉద్యోగులందరికీ ఇవ్వాలని కోరారు. 2018 జూలై నుంచి విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన డిఆర్, పిఆర్‌సి బకాయిలను వెంటనే నగదు రూపంలో చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. 2018 జూలై నుంచి ఎందరో విశ్రాంత ఉద్యోగులు మరణించారని వారికి రావాల్సిన బకాయిలను వారసులకు వెంటనే చెల్లించాలన్నారు. ఏడు మండలాల నుంచి జిల్లా ఆఫీస్ బేరర్లు మండల శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సివిపి తగ్గింపు కాల పరిమితిని 15 ఏళ్ల నుంచి 11 ఏళ్లకు తగ్గించాలని ఇచ్చిని మెమోకు జిఒ ఇవ్వాలని, 11వ పిఆర్‌సిలో తగ్గించిన అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ తిరిగి పదో పిఆర్‌సిలో ఇచ్చినట్లుగా ఇవ్వాలని, 11వ పిఆర్‌సిలో ఇచ్చిన గ్రాట్యూటీ రూ.16 లక్షల రూపాయలు జూలై 2018 నుంచి అమలు చేసేలా ఉత్తర్వులు ఇవ్వాలని తీర్మానించారు. ఈ సమావేశంలో సహాధ్యక్షులు పిఎస్ ప్రసాదరావు, పప్పు వెంకట రామారావు, ఎస్ఎం.అలీసాహెబ్, కొప్పు ఏసురత్నం, ఐవి సత్యం తదితరులు పాల్గొన్నారు.

స్కౌట్ విద్యార్థులకు ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి - కడియం

తూర్పుగోదావరి జిల్లా పిఎంసి శ్రీ పాఠశాలల స్కౌట్స్ అండ్ గైడ్ పెట్రోల్ లీడర్స్ ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం, క్యాంపు డైరెక్టర్ టి.సత్యనారాయణ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. జిల్లా స్కౌట్ కార్యదర్శి రాజ్‌కుమార్ మాట్లాడుతూ శిక్షణా తరగతుల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా విజయవంతం చేసినందుకు పాఠశాల సిబ్బందికి, జిల్లా విద్యాశాఖ తరపున అభినందనలు తెలిపారు. క్యాంపు ఆర్గనైజర్ గొల్లపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమానికి సహకారాలు అందించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.. స్కౌట్ మాస్టర్ ట్రైనీస్ నారాయణమూర్తి, బ్రహ్మేశ్వరరావు, శ్రీనివాస్‌లు హెచ్‌ఎం, స్కౌట్ టీచర్, జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్, గైడ్ టీచర్‌లను ఘనంగా సత్కరించారు. విశేష ప్రతిభ చూపించిన స్కౌట్స్ అండ్ గైడ్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



నేరాలు ఘోరాలు



బెల్లపుఊటను ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

2,700 కిలోల బెల్లం ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం నిర్వహించిన వివిధ దాడుల్లో స్వాధీనం చేసుకున్న సారా తయారీకి ఉపయోగించే 2,700 కేజీల బెల్లాన్ని ధ్వంసం చేశారు. స్థానిక ఏలేరు కాలువ వంతెన వద్ద ఎక్సైజ్ డిప్యూటీ సూపరింటెండెంట్ మౌనిక సమక్షంలో ఎక్సైజ్ సిఐ అర్జునరావు ఆధ్వర్యంలో ఎక్సైజ్ సిబ్బంది ఈ బెల్లాన్ని ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ చిట్టిబాబు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వివాహిత మృతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

విద్యుత్ షాక్ గురై వివాహిత మహిళా మృతి చెందింది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కర్రివానిరేవు పంచాయతీ పరిధిలోని చింతావానిరేవుకు చెందిన రేకాడి ధన కుమారి (23) శుక్రవారం ఉదయం ఇంట్లో వేడినీళ్ల కాయడానికి హీటర్ స్విచ్ వేసింది. దీంతో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి భర్త, ఒక కుమార్తె ఉన్నారు.

మద్యం మత్తులో ట్రాక్టర్ డ్రైవర్ వీరంగం

ప్రజాశక్తి-కాజులూరు

మండలంలోని సెలపాక శివారు దేగలబాటలో శుక్రవారం మద్యం మత్తులో ట్రాక్టర్ డ్రైవర్ వీరంగం సృష్టించడంతో పలువురు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు, గొల్లపాలెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సెలపాక శివారు దేగల పేటలో ట్రాక్టర్ డ్రైవర్ దేగల వెంకట సత్యనారాయణ, బాధితులు కరెడ్ల శ్రీరామ్, కరెడ్ల సత్తిబాబు, కరెడ్ల సత్యమణి ఒకే వీధిలో నివాసం ఉంటున్నారు. దేగల సత్యనారాయణ ట్రాక్టర్ నడుపుకుంటూ అదే వీధిలో ఇంటి పక్కన పెట్టుకున్న మోటార్ సైకిల్‌ను గుద్దుకుంటూ వెళ్లిపోవడంతో శ్రీరామ్, సత్తిబాబు నిలదీశారు. దీంతో ట్రాక్టర్ డ్రైవర్ సత్యనారాయణ తీవ్ర దుర్భాషలాడుతూ వెళ్లిపోయాడు ఈ క్రమంలో మోటార్ సైకిల్ పడిపోవడంతో శ్రీరామ్ బైకును పక్కకు జరుపుతుండగా సత్యనారాయణ తల్లి సుబ్బలక్ష్మి సాయం చేస్తుండగా మరల ట్రాక్టర్‌తో వీరిని ఢీకొట్టడంతో డ్రైవర్ సత్యనారాయణ తల్లి సుబ్బలక్ష్మి, పలువురు మహిళలు గాయపడ్డారు. స్థానికలు స్పందించి కాకినాడ ప్రభుత్వాసుపత్రికి వీరిని తరలించారు. గొల్లపాలెం ఎస్ఐ మోహన్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

రాముని విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలం పటవల పంచాయతీ రాఘవేంద్రపురంలో కోదండ రాముని విగ్రహ పున్నప్రతిష్ట శుక్ర వారం ఘనంగా నిర్వహించారు. ఈ నెల 12వ తేదీ నుంచి నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల్లో పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాదిమందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు, ఆలయ కమిటీ ప్రతినిధులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకల్లో గ్రామస్తులు

ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల శుక్రవారం జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు నిర్వహించారు. **ప్రత్తిపాడు:** మండలంలో ఉత్తరకంచి, పలు గ్రామాల్లో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉత్తరకంచి గ్రామంలో జనసేన పార్టీ నాయకుడు శీరం శ్రీను ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. శ్రీను మాట్లాడుతూ రాష్ట్రంలో జనసేన పార్టీకి బలం పెరుగుతోందని, నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేయడానికి పార్టీ తరపున ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో శీరం పెద్దకాపు, అనపర్తి రమేష్, పోతురాజు శివ పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** పిఠాపురం చిత్రాడ లో శుక్రవారం నిర్వహించిన జనసేన పార్టీ ఆవిర్భావ సభకు మండలంలోని 17 గ్రామ పంచాయతీ నుంచి జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో చల్లపల్లి సర్పంచ్ ఇసుకపట్ల జయమణి, జనసేన నాయకులు ఇసుక పట్ల రఘుబాబు, ఆకుల సూర్యనారాయణ మూర్తి, అయితాబత్తుల ఉమా మహేశ్వరరావు, చిక్కం సూర్యమోహన్, ఆకుల బుజ్జి, చిక్కం సుధారాణి తదితరులు ఉన్నారు. **ముమ్మిడివరం:** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభకు నియోజకవర్గం నుంచి శ్రేణులు భారీగా తరలివెళ్లారు. నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త గోదశి పుండరీష్ ఆధ్వర్యంలో సుమారు 50 కారులలో నగర పంచాయతీ పరిధిలోని స్థానిక టిటిఆర్ కళ్యాణ మండపం నుంచి జనసైనికులు, మహిళలు పిఠాపురం చిత్రాడ సభకు తరలి వెళ్ళారు. టౌన్ జనసేన ప్రెసిడెంట్ కర్రా దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ ను పుండరీష్ కట్ చేశారు. కార్యక్రమంలో దూడల స్వామి,మదాల శ్రీధర్,గొలకోటి సురేష్, కామన ప్రసాద్ గౌడ్,గాలిదేవర బుల్లి,పెద్దిరెడ్డి సర్వేష్, జగతా శివ, పాయసం సాయి తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** మండలంలోని అంగరలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జనసేన జెండాను ఎగరవేసి కేక్ కటింగ్ చేశారు.

'పశ్చిమ'లో ముగ్గురు మృతి

మండపేటలో విషాద ఛాయలు

ప్రజాశక్తి - మండపేట

పశ్చిమ గోదావరి జిల్లాలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండపేట రావులపేటకు చెందిన ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటనతో మండపేటలో తీవ్ర విషాదం నెలకొంది. మండపేటకు చెందిన భోగిళ్ల పాపారావు మేనకోడలు ఉప్పులూరి రమ్య తన భర్తతో కలిసి అమెరికాలో ఉంటోంది. ఇటీవలే వారు అమెరికా నుంచి హైదరాబాద్ వచ్చారు. శనిరం మండపేటకు సమీపంలో ఉన్న ఏడిదలో దేవలయంలో ధ్వజ స్తంభం ప్రతిష్టాపన కార్యక్రమం ఉంది. ఈ కార్యక్రమానికి రమ్యను తీసుకురావాలని తన కుమారుడు భోగిళ్ల వెంకటసత్యసురేన్‌కు తెలిపాడు. దీంతో వెంకట సత్యసురేన్ తన భార్య నవ్య, నాలుగేళ్ల కుమార్తె వాసవికృష్ణతో హైదరాబాద్ వెళ్లాడు. శుక్రవారం కారులో రమ్యతో సురేన్ కుటుంబం బయలు దేరింది. కారు తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి వద్దకు చేరుకునే సరికి జాతీయ రహదారి పనులు చేస్తున్న వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో భోగిళ్ల వెంకటసత్యసురేన్(37), భార్య నవ్య(34) అక్కడికక్కడే మృతి చెందారు. వారి కుమార్తె వాసవి కష్ణ తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందింది. ఈ ప్రమాదంలో గాయపడిన ఉప్పులూరి శ్రీరమ్యను రాజమహేంద్రవరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కుమారుని కుటుంబాన్ని కోల్పోయిన తండ్రి పాపారావు దంపతులు రోదిస్తున్న తీరు అందర్నీ కంట తడిపెట్టించింది. ఆడుతూ పాడుతూ తిరిగే మనవరాలు ఇక రాదని తెలిసి వారు గుండెలవిసేలా ఏడుస్తున్నారు. వారిని సముదాయించడం ఎవరితరమూ కావట్లేదు.



డాక్టర్ సుధారాణిని సన్మానిస్తున్న సిబ్బంది

బాలికల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

విద్యార్థి దశలో బాలికలు శరీర ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ పితాని సుధారాణి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముగింపు సందర్భంగా శుక్రవారం నవోదయ విద్యాలయలో బాలికలు, మహిళల ఆరోగ్య పరిరక్షణ, సమస్యలపై ఆమె అర్థమయ్యే రీతిలో ప్రసంగించారు. అనంతరం డాక్టర్ సుధారాణిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ కాటా రామకృష్ణయ్య, బి.శర్వాణి, హేమలత, రాజ్యలక్ష్మి, అనురాధ, స్వప్న, సుమశ్రీ, శిబా, పార్వతి, రాధా కుమారి, సనపల సత్యనారాయణ పాల్గొన్నారు.

డ్రోన్ టెక్నాలజీపై వర్క్‌షాప్ విజయవంతం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం



వర్క్షషాప్‌లో పాల్గొన్న ప్రముఖులు

స్థానిక ఆర్ట్స్ కళాశాలలోని వాణిజ్య విభాగం, ఆంధ్ర విశ్వవిద్యాలయం-ఇన్నొవేషన్ సెంటర్ ఫర్ డ్రోన్ టెక్నాలజీతో కలిసి డ్రోన్ టెక్నాలజీపై మూడు రోజుల రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం రెక్టార్ర్ ప్రొఫెసర్ ఎన్. కిశోర్‌బాబు సహకారం అందించారు. డ్రోన్ టెక్నాలజీ విస్తృత అవకాశాలను పరిశీలించేందుకు అకడమియా మరియు పరిశ్రమను ఒకచోట చేర్చడంలో ఆయన పాత్ర ఎంతో కీలకమైంది. వర్క్‌షాప్‌ను ప్రిన్సిపల్ రామచంద్ర ప్రారంభించి మాట్లాడారు. డ్రోన్ టెక్నాలజీ వినియోగాలు, భవిష్యత్ అవకాశాలను వివరించారు. డాక్టర్ ఒఆర్ఎం.రావు, ఎయు ఐసిడిటి అధ్యక్షులు మాట్లాడుతూ ఐసిడిటి చేపడుతున్న కార్యకలాపాలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చర్యల్లో డ్రోన్ల వినియోగం, విపత్తు నిర్వహణ సహా అనేక రంగాల్లో డ్రోన్ సాంకేతికత వినియోగం గురించి వివరించారు. విశేషంగా, ఈ వర్క్‌షాప్‌లో బిబిఎ ఈవెంట్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు పాల్గొన్నారు. భౌతికశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కోమలలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని, భవిష్యత్ ప్రయోజనంగా మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల, ఎయు ఐసిడిటి మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది, ఈ ఒప్పందం వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు డా. బి. ప్రతిమ మరియు డా. పి. సునంద సహకారంతో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రోగ్రామం ఆఫీసర్ డాక్టర్ ఎన్.శ్రీనివాస్‌రావు, డాక్టర్ పివివి.సత్యనారాయణ, డాక్టర్ కోమల లక్ష్మి, డాక్టర్ మూర్తి, డాక్టర్ బి.ప్రథిమ, డాక్టర్ పి.సునంద, డాక్టర షణ్ముఖ-ావు, వి.రమేష్‌కృష్ణ, ఎంవై.నాయుడు, భవాని శంకర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - సీతానగరం

పోలవరం 11కెవి కెనాల్ ఫీడర్ పనులు నిమిత్తం శనివారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం రెండు వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నామని రాజమహేంద్రవరం ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ దాట్ల శ్రీధర్‌వర్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీతానగరం మండలంలో పురుషోత్తపట్టణం, రామచంద్రపురం, వంగలపూడి, సింగవరం, పెద్దకొండేపూడి, అచ్చియ్యపాలెం, చీపురుపల్లి, నలకోట గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.

ఘనంగా హోలీ సంబరాలు

ప్రజాశక్తి- గోకవరం

గోకవరం వెలమ పేటకు చెందిన మహిళలు, చిన్నపిల్లలు హోలీని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ వసంతరుతువులో వచ్చే అతి ముఖ్యమైన పండుగ హోలీ అన్నారు. ఈ పండుగ వయస్సుతో సంబంధం లేకుండా పండుగని పెద్దలు నుండి చిన్న పిల్లల వరకు పండును జరుపుకుంటారని తెలిపారు. **రాజమహేంద్రవరం:** జిల్లాలో హోలీ సంబరాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. గోకవరం, రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం రూరల్, కొవ్వూరు తదితర ప్రాంతాల్లో రంగులు జల్లుకుంటూ ఆనందంగా గడిపారు. నగరపాలక సంస్థలో అధికారులు, సిబ్బందితో కలిసి కమిషనర్ కేతన్‌గార్గ్ హోలీ పండుగను నిర్వహించుకున్నారు. ప్రతి ఒక్కరి మీద స్వయంగా రంగులు చల్లారు. నగరపాలక సంస్థ గతంలో ఎన్నడూ హోలీ పండుగ జరుపలేదని తెలిసిందని ఆనందోత్సాహాలతో జరిగే పండుగను నగరపాలక సంస్థ సిబ్బందితో జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించామని ఆయన తెలిపారు. ముఖ్యంగా పారిశుధ్య సిబ్బంది ఈ పండుగలో పాల్గొనడం తనకు ఆనందం కలిగించిందనానరు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనరు పివి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్‌వి.రమణ, సూపరింటెండింగ్ ఇంజినీర్ ఎంసిహెచ్.కోటేశ్వరరావు, సిటీ ప్లానర్ జి.కోటయ్య, మేనేజర్ అబ్దుల్ మాలిక్ అఫ్సర్, రెవెన్యూ అధికారి-1 కెబిఆర్‌రవికుమార్, రెవెన్యూ అధికారి -2 సిహెచ్.శ్రీనివాసరావు, శానిటరీ సూపర్‌వైజర్ ఐ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ ఆదిరెడ్డికి పలువురి కృతజ్ఞతలు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్/ అయినవిల్లి

తమ సమస్యల పట్ల అసెంబ్లీలో విద్యాశాఖ మంత్రికి తెలియజేసిన రాజమహేంద్రవరం ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేస్తున్నామని పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్ల యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.సత్యనారాయణ) శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాశాఖ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న టువంటి పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లు అనగా ఆర్ట్, క్రాఫ్ట్, పిఇటిలు గురించి అసెంబ్లీలో రాజమహేంద్రవరం ఎంఎల్‌ఎమాట్లాడి పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లుఅనే పదం తొలగించాలని, ఫుల్ టైం ఒకేషనల్ టీచర్స్ గా మార్పు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించి వారికి మినిమం టైం స్కేల్ అమలు చేయమని విద్యాశాఖ మంత్రి లోకేష్ ను అడగడం సంతోషం అన్నారు. ఆయనకు ప్రత్యేకంగా జిల్లా పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్ల యూనియన్ తరపున జనరల్ సెక్రటరీ పోలిశెట్టి నరసింహ చంద్ర కుమార్, ట్రెజరర్ జనుపల్లి అశోక్ బాబు అభినందనలు తెలియజేశారు.



ఆదర్శ సేవా అవార్డు స్వీరించిన గారపాటి దంపతులు

గారపాటి దంపతులకు అవార్డు ప్రదానం

ప్రజాశక్తి - ఆలమూరు

హైదరాబాద్‌కు చెందిన కళారంగ సంస్థ యువ ఆర్ట్స్ థియేటర్స్ అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అత్యుత్తమ సేవలను అందించిన ఆదర్శ దంపతులకు పలు అవార్డులను ప్రకటించింది. అందులో భాగంగా ఆలమూరు మండలంలో పెదపళ్లకు చెందిన చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాసరావు, పద్మజ దంపతుల సేవలను గుర్తించి వారికి స్త్రీశక్తి, సేవా మూర్తుల విభాగంలో అవార్డుకు ఎంపిక చేసింది. హైదరాబాద్‌లో గురువారం రాత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ అవార్డుల ప్రముఖుల చేతుల మీదుగా ప్రదానం చేశారు. తన సేవా, సామాజిక దృక్పథాన్ని గుర్తించి అవార్డుకు ఎంపిక చేసిన యువ ఆర్ట్స్ థియేటర్స్‌కు గారపాటి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం పెద్దపళ్లలో విలేకరులకు వివరాలు వెల్లడించారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, పాలంగి

ఉండ్రాజవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా

టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి. నెం.11/2025 — తేది.14-03-2025

తూర్పుగోదావరి జిల్లా, ఉండ్రాజవరం మండలం, పాలంగి గ్రామపంచాయతీ నందు 2025-2026 సంవత్సరమునకు దిగువ షెడ్యూలు దాఖలా టెండర్లు పిలవడమైనది. సదరు షెడ్యూలు దాఖలా టెండర్లను ది. 19-03-2025 సం॥రం తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గం॥ వరకు పాలంగి గ్రామపంచాయతీ నందు స్వీకరించబడును. దాఖలైన టెండర్లను అదే రోజు మధ్యాహ్నం గం॥ 3.00 లకు హాజరైన టెండరుదారుల సమక్షములో తెరవబడును. కావున ఆసక్తి గలవారు టెండర్లు దాఖలు చేసుకొనగలందులకు కోరడమైనది. షరతులు మరియు నియమ నిబంధనలు పాలంగి గ్రామపంచాయతీ కార్యాలయము నందు కార్యాలయపు పనివేళల యందు తెలుసుకొనవలెను.

వ.నెం.	పని పేరు	వ్యక్తుల సంఖ్య	పని కాలము	ధరావత్తు
1	పారిశుధ్య పనులు	18	2025-2026	50
2	పంపు ఆపరేటరు	2	2025-2026	50
3	ఎలక్రీషియన్	1	2025-2026	50
4	ట్రాక్టరు డ్రైవరు	1	2025-2026	50
5	గ్రీన్ అంబాసిడర్లు	3	2025-2026	50
6	పి.హెచ్. సామానులు	--	2025-2026	100
7	వాటరు వర్క్సు సామానులు	--	2025-2026	100
8	ఎలక్ట్రికల్ గూడ్సు	--	2025-2026	100
9	స్టేషనరీ	--	2025-2026	100

సం/- **పంచాయతి కార్యదర్శి**
గ్రామపంచాయతీ, తాడిపర్రు, ఉండ్రాజవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయం, సత్యవాడ

ఉండ్రాజవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా

టెండరు ప్రకటన

రిక.నెం. 23/2025 — తేది.14-03-2025

తూర్పుగోదావరి జిల్లా, ఉండ్రాజవరం మండలం, సత్యవాడ గ్రామపంచాయతీ నందు 2025-2026 సంవత్సరమునకు అనగా ది. 01-04-2025 నుండి 31-03-2026 వరకు ఈ క్రింది ఉదహరించిన పనులు చేయుటకు సీలు వేసిన టెండర్లు పిలవడమైనది. సదరు టెండర్లు ది. 19-3-2025వ తేదీ సాయంత్రం 4.00 గంటల వరకూ టెండర్లు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం 4.30 లకు టెండర్లు పంచాయతి కార్యదర్శి వారిచే గాని, లేక వారి అధికారం ఇవ్వబడిన మరియొకరిచే గాని టెండర్లు తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్ నందు చూపబడిన టెండర్లు డిపాజిట్లు చెల్లించి రశీదు జతపరచవలెను. ఇతర వివరములు కార్యాలయం పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1	ప్రజారోగ్య పారిశుధ్య నిర్వహణ పనులు చేయుటకు - 4 పోస్టులు (ఇంటింటికి చెత్త సేకరణ/ డ్రైన్ క్లీన్/ సెగ్రేసన్)	ఒక్కొక్కరికి రూ.50/-
2	రక్షిత మంచినీటి పథకములు నిర్వహణ - 2 పోస్టులు మరియు కార్యాలయ పనులు	ఒక్కొక్కరికి రూ.50/-
3	వీధి దీపములు రిపేరు చేయుటకు లైట్ ఒక్కింటికి రేటు	రూ. 50/-
4	బుక్స్ & స్టేషనరీ సామాన్లు సరఫరా చేయుట	రూ. 100/-
5	విద్యుత్ విడి పరికరములు సప్లయి చేయుట (కలెక్టర్ అప్రూవల్ ఆథరైజ్డ్ డీలర్లు మాత్రమే)	రూ. 100/-
6	ప్రజారోగ్య సామానులు సప్లయి చేయుట (కలెక్టర్ అప్రూవల్ ఆథరైజ్డ్ డీలర్లు మాత్రమే)	రూ. 100/-
7	వాటర్ వర్క్స్ సామానులు సప్లయి చేయుట (కలెక్టర్ అప్రూవల్ ఆథరైజ్డ్ డీలర్లు మాత్రమే)	రూ. 100/-
8	పారిశుధ్య రిక్షాలు సప్లయి చేయుట 2 రిక్షాలు	రూ. 100/-

సం/- **శ్రీమతి ఇందుకూరి దేవీ భార్గవి**
సర్పంచ్, గ్రామపంచాయతి, సత్యవాడ
ఉండ్రాజవరం మండలం, తూ॥గో॥జిల్లా

సం/- **గుణ్ణం ప్రసాదరావు**
పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతి, సత్యవాడ
ఉండ్రాజవరం మండలం, తూ॥గో॥జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయం, తాడిపర్రు

ఉండ్రాజవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా

టెండరు ప్రకటన

రిక.నెం. 37/2025 — తేది.10-03-2025

తూర్పుగోదావరి జిల్లా, ఉండ్రాజవరం మండలం, తాడిపర్రు గ్రామపంచాయతీ నందు 2025-2026 సంవత్సరమునకు అనగా ది. 01-04-2025 నుండి 31-03-2026 వరకు ఈ దిగువ ఉదహరించిన పనులు సీలు వేసిన టెండర్లు పిలవడమైనది. సదరు టెండర్లు ది. 15-3-2025వ తేదీ సాయంత్రం 4.00 గంటల వరకూ టెండర్లు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం 4.30 లకు టెండర్లు పంచాయతి కార్యదర్శి వారిచే గాని, లేక వారి అధికారం ఇవ్వబడిన మరియొకరిచే గాని టెండర్లు తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్ నందు చూపబడిన టెండర్లు డిపాజిట్లు చెల్లించి రశీదు జతపరచవలెను. ఇతర వివరములు కార్యాలయం పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1	ప్రజారోగ్య పారిశుధ్య నిర్వహణ పనులు చేయుటకు - 4 పోస్టులు (ఇంటింటికి చెత్త సేకరణ/ డ్రైన్ క్లీన్/ సెగ్రేసన్)	ఒక్కొక్కరికి రూ.50/-
2	రక్షిత మంచినీటి పథకములు నిర్వహణ - 2 పోస్టులు మరియు కార్యాలయ పనులు	ఒక్కొక్కరికి రూ.50/-
3	వీధి దీపములు రిపేరు చేయుటకు లైట్ ఒక్కింటికి రేటు	రూ. 50/-
4	బుక్స్ & స్టేషనరీ సామాన్లు సరఫరా చేయుట	రూ. 100/-
5	విద్యుత్ విడి పరికరములు సప్లయి చేయుట (కలెక్టర్ అప్రూవల్ ఆథరైజ్డ్ డీలర్లు మాత్రమే)	రూ. 100/-
6	ప్రజారోగ్య సామానులు సప్లయి చేయుట (కలెక్టర్ అప్రూవల్ ఆథరైజ్డ్ డీలర్లు మాత్రమే)	రూ. 100/-
7	వాటర్ వర్క్స్ సామానులు సప్లయి చేయుట (కలెక్టర్ అప్రూవల్ ఆథరైజ్డ్ డీలర్లు మాత్రమే)	రూ. 100/-
8	పారిశుధ్య రిక్షాలు సప్లయి చేయుట 2 రిక్షాలు	రూ. 100/-

సం/- **పి.ముసలయ్య,** పంచాయతి కార్యదర్శి
గ్రామపంచాయతీ, తాడిపర్రు, ఉండ్రాజవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా



మాధవ్‌ను పరామర్శిస్తున్న ముద్రగడ గిరిబాబు

ఏలేశ్వరంలో గిరిబాబు పర్యటన

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఏలేశ్వరంలో ముద్రగడ గిరిబాబు శుక్రవారం పర్యటించారు. ఏలేశ్వరంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వాగు బలరాం సోదరుడు వాగు మాధవ్‌ను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గిరిబాబు మాట్లాడుతూ వైసిపిని బలోపేతం చేసి పార్టీని ముందుకు తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు శిడగం వెంకటేశ్వరరావు, బదిరెడ్డి గోవింద్, సుంకర రాంబాబు, సామంతుల సూర్య కుమార్, గోళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



రంగుల హోలీ జరుపుకుంటున్న చిన్నారులు

ఉత్సాహంగా హోలీ పండుగ

ప్రజాశక్తి - సామర్లకోట

రంగుల హోలీ సంబరాలను సామర్లకోటలో శుక్రవారం పిల్లలు, యువత ఆనందంతో జరుపుకున్నారు. దేశవ్యాప్తంగా ఒడిషా, రాజస్థాన్ వంటి పలు రాష్ట్రాల్లో జరుపుకునే ఈ హోలీ పండుగను తెలుగు ప్రజలు సైతం ఆనందంగా జరుపుకున్నారు. ప్రజలు మనస్సులో ఒకరిపట్ల ఒకరిపై ద్వేషాలని పక్కనబెట్టి కలిసి ప్రేమతో జరుపుకునే పండుగగా హోలీకి పండుగకు ఒక ప్రాముఖ్యత ఉంది.సామర్లకోటలో చిన్నారులు, యువత రంగునీళ్లను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ, కేరింతలు కొడుతూ వేడుకలు జరుపుకున్నారు.

పడిపోయినవి

పెద్దాపురం కంచర వీధికి చెందిన కొసనా వీర వెంకట సత్యన్నారాయణ, S/o. వీర్రాజు తెలియజేయునది ఏమనగా, పెద్దాపురం పట్టణం తాడితోటలో సర్వే నెంబరు 1-1-6/1 లో డోరు నెంబరు 4-5-11ఎ లో వున్న 176.66 చదరపు గజాల స్థలంలో నాకు 88 చదరపు గజాల స్థలం కలదు. ఈ ఖాళీ స్థలానికి సంబంధించిన దస్తావేజులు ది. 25-2-2025వ తేదీన జిరాక్సు నిమిత్తం పెద్దాపురం మెయిన్‌రోడ్డులో తీసుకుని వెడుతుండగా పడిపోయినవి. దొరికినవారు ఈక్రింది అడ్రసులో అందజేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు
కొసనా వీర వెంకట సత్యన్నారాయణ
S/o. వీర్రాజు, డో.నెం. 16-5-8
కంచర వీధి, పెద్దాపురం
కాకినాడ జిల్లా, సెల్: 9959275863

మహారాజశ్రీ తణుకు 1వ అదనపు సివిల్ (జూనియర్ డివిజన్) జడ్జి వారి కోర్టులో

E.P.53/2024 in O.S.409/2020

వాది/DHR : పచ్చిపులుసు వీరవెంకట సత్యనారాయణ

And

ప్రతివాది/JDR : ధనిశెట్టి మాధవి, W/o.వీరభద్రరావు, డోరునెం.2-78, మెయిన్‌రోడ్డు, మోర్త, ఉండ్రాజవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా.

వాది/D.H.R చేయించిన ప్రకటన

పై నంబరు వారెంటు గ్రంథంలో వాది/DHR బాకీ నిమిత్తం మీ తాలుకు మోర్త గ్రామంలో గల డోరునెం.2-78, R.S.No.135/13, 242 చ.గలు లో గల RCC బిల్డింగ్ వేలం వేయించవలసినదిగా కోరుచూ పై పిటిషను DHR దాఖలు చేసుకొని ఉన్నారు. సదరు గ్రంథంలో మీరు శ్రీకోర్టు వారు నోటీసులను (సమన్ల)ను తీసుకొనకుండా కాలయాపన, ఆలస్యం, జాప్యం చేయుచున్నందున ఈ పత్రికా ప్రకటన ద్వారా మీరు కోర్టు వారు నోటీసులను అమలు జరుగుటకు గాను కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చినందున **ది.1-4-2025వ తేదీన ఉదయం 10.30 గం.ని॥లకు** మీరు గాని, మీ తరపు అడ్వకేట్ గారుని స్వయంగా హాజరై ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల సదరు దావా పరోక్షముగా తీర్మానించబడును. ఇందుమూలంగా తెలియపర్చడమైనది.

SHAIK MOTHI, B.Com., L.L.B.
తణుకు — Advocate, Tanuku,W.G.Dt.
Dt.10-3-25 — Cell:9010983638, 6301742006

మహారాజశ్రీ ముమ్మిడివరం సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

I.A. 564/2024, I.A. 565/2024
I.A. 566/2024 in O.S. No. 20/2018

Between:

Golakoti Vishnumurthy & Others
-పిటీషనర్స్/ వాద్లు

AND

Golakoti Aadhinarayana & Others
-రెస్పాండెంట్స్/ ప్రతివాద్లు

To:

పెద్దిరెడ్డి సూర్యకుమారి, W/o. రాంబాబు (వెంకటస్వామి), అయినవిల్లి గ్రామం, అయినవిల్లి మండలం.

పై నెంబరు పిటీషన్‌ను పిటిషనర్స్ మిమ్మల్ని మూడవ ప్రతివాది యొక్క వారసురాలుగా నిర్ధారించి పై నెంబరు దావాలో పదవ ప్రతివాదిగా జాయిన్ చేయమని మరియు అందులకు పిటీషన్‌ను దాఖలు చేయడానికి అయిన ఆలస్యమును మరియు Abatement ఆర్డరును రద్దు చేయించమని, మున్నగు పరిహారమును కోరుచూ పై నెంబరు పిటీషన్స్‌ను వాదులు పై దావాలో దాఖలు చేసియున్నారు. సదరు పై నెంబరు పిటిషన్‌లో మీకు నోటీసులు నిమిత్తం మరియు మీ హాజరు నిమిత్తం వాయిదా **ది. 17-03-2025 అయివున్నది. కావున మీరు వాయిదా రోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** శ్రీ పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, లాయరు గారి ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలను తెలుపుకొనవలెనని, అట్లు కాని ఎడల మీ పరోక్షమందున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

శ్రీ కుచ్చర్లపాటి తాతంరాజు
శ్రీ గుత్తుల శ్రీనివాసరావు
కుమారి మట్ట రమ్య
ముమ్మిడివరం — అడ్వకేట్స్, ముమ్మిడివరం
ది.08-3-2025 — సెల్: 94405 28135

ఆశీల వసూలుకు 17న వేలం

ప్రజాశక్తి-గొల్లప్రోలు

ఈ నెల 17న ఉదయం 11 గంటలకు నగర పంచాయతీ కార్యాలయం కౌన్సిల్ హాల్లో 2025-26 సంవత్సరానికి సంబంధించి డైలీ మార్కెట్‌లో ఆశీల వసూలుకు బహిరంగ వేలం నిర్వహిస్తామని కమిషనర్ ఎన్.కనకారావు ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనేవారు రూ.లక్ష అడ్వాన్స్, సాల్వెన్సీ సర్టిఫికెట్ విలువ రూ.రెండు లక్షలు, సర్టిఫికెట్ 2025లో పొందినదై ఉండాలని, అడ్వాన్స్ సొమ్ము నగదు రూపంలో చెల్లించాలని ఇతర వివరాల కోసం కార్యాలయపు పని వేళలో సిబ్బందిని సంప్రదించాలని కమిషనర్ కోరారు.

సభకు తరలిన జనసేన నేతలు

ప్రజాశక్తి -కరప

జనసేనపార్టీ ఆవిర్భావ సభకు జనసేన నాయకులు, కార్యకర్తలు కరప మండలం నుండి భారీగా తరలి వెళ్లారు. శుక్రవారం సభకు యానాం నుంచి కాకినాడ వచ్చే రోడ్డు మార్గంలో ఉప్పలంక వద్ద జనసేన నాయకులకు స్వాగతం పలుకుతూ పార్టీ సీనియర్ నాయకులు భోగిరెడ్డి కొండబాబు ముఖద్వారం ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో భోగి రెడ్డి గంగాధర్, నున్న గణేష్ నాయుడు, యాళ్ల వీర వెంకట సత్యనారాయణ, గొల్లపల్లి శేఖర్, సుందరపల్లి సత్తిబాబు, ఎన్.ప్రసన్న కుమార్, సైనవరపు శంకర్, బండారు మురళి, ముద్రగడ రమేష్, గంట మల్లేశ్వర స్వామి పేకేటి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

In the Court of the Principal Senior Civil Judge at Kakinada

A.S. No. 101/2019

Between:

Boddu Siva Kumari and another
...*Appellants/ Plaintiffs*

AND

Mosa Bangaramma and Others
...*Respondents/ Defendants*

To:

R-3: Mosa Poliraju @ Polayya, S/o. Tatabbai, Business, D.No. 59-19-66, Jagannaickpur, Kakinada.

పై నెంబరు అప్పీలు దావాలో 3వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు అప్పీలు సమన్లు పంపినను మీరు తీసుకొనకుండగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 28-03-2025వ తేదీకి** వాయిదా వేసినారు. **మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై అప్పీలు దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

పి.మల్లేశ్వరరావు
జి.వి.ఎల్.నరసింహం
వి.శ్రీనివాసరావు, అడ్వకేట్
కాకినాడ, సెల్: 9848073538

జనరల్ నోటీసు

మహారాజశ్రీ 13వ అడిషనల్ జిల్లా మరియు సెషన్సు జడ్జి వారి కోర్టులో, రామచంద్రపురం

గార్డియన్ ఓ.పి. నెం. 18/2025

Between:

1. చిలుకోటి శివకుమార్
2. చిలుకోటి వరలక్ష్మి
3. చిలుకోటి హరిత దేవి
4. చిలుకోటి జశ్వంత్ మణికంఠ

-పిటీషనర్లు

(4వ పిటీషను మైనరు గాన రిప్రజెంటెడ్ బై తండ్రి మరియు గార్డియన్ అయిన 1వ పిటిషనరు చిలుకోటి శివకుమార్)

మరియు

నిల్ -రెస్పాండెంట్లు

ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని మైనరు అయిన 4వ పిటిషనరు తరపున గార్డియన్‌గా ఉండి, మైనరు పోషణ, విద్య, వైద్య మరియు ఇతర అవసరముల నిమిత్తం రూ. 12,00,000/- (అక్షరాల పన్నెండు లక్షల రూపాయలు మాత్రము)కు బిక్కవోలు మండలం, పూలపల్లి గ్రామ కాపురస్తుడు అయిన సబ్బారపు గోవిందరాజు గారి కుమారుడు సబ్బారపు చిన్నబాబు అనే ఆసామికి విక్రయించుటకు అనుమతి మంజూరు చేయమని కోరుచూ శ్రీ కోర్టు వారి ఎదుట పై నెంబరు గార్డియను ఓ.పి. పిటీషనర్లు దాఖలు చేసియున్నారు. సదరు గార్డియను ఓ.పి. పై కోర్టులో దివి. 08-04-2025వ తేదీకి వాయిదా అయి వున్నది. కావున 4వ పిటీషనరుకు గార్డియనుగా ఉండి దిగువ షెడ్యూలు స్థిరాస్తిని 1వ పిటీషనరు సబ్బారపు చిన్నబాబు గారికి, పైన తెలిపిన ధరకు విక్రయించుటకు ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు ఉన్నను **దివి. 08-04-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై అభ్యంతరములు తెలియజేయవలెను. అట్లు ఎటువంటి అభ్యంతరములు రాని యెడల తదుపరి ఉత్తర్వులు శ్రీ కోర్టు వారు జారీ చేయుదురని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు

తూర్పుగోదావరి జిల్లా, బిక్కవోలు మండలం, శ్రీ బిక్కవోలు సబు రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన పూలపల్లి గ్రామపంచాయతీ ఏరియాలోని పూలపల్లి గ్రామం తాలూకు జిరాయితీ పల్లం రివిజను సర్వే నెం. 132 రు, పూరా య. 4-13 ట్లులో దక్షిణంలో తూర్పు య. 1.00ట్లులో పడమర వైపు పిటీషనర్ల తాలూకు య. 0.50 ట్లు భూమికి దర్మిలా ప్రభుత్వం వారు సమగ్ర భూ సర్వే చేసి 1వ పిటిషనరు పేరున ఇచ్చిన IB ప్రకారం సర్వే నెంబరు 132 రుకు ఎల్.పి. నెంబ. 2496 రు, ఖాతా నెం. 1805 దాఖలా య. 0.50 ట్లు లేక 0.202 హెక్టార్ల వ్యవసాయ భూమికి హద్దులు వివరం.

తూర్పు: యీ నెంబరులో వానపల్లి సావిత్రి గారి భూమి. **పడమర:** యీ నెంబరులో గుణ్ణం లతాదేవి గారి భూమి. **ఉత్తరం:** యీ నెంబరులో గుణ్ణం లతాదేవి గారి భూమి. **దక్షిణం:** నక్కల కాలువ గట్టు. పైన తెలిపిన స్థిరాస్తి యావత్తు యాజిమెంటు హక్కులతో సహా.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)

రామచంద్రపురం
14-03-2025

K.M.M.SRINIVAS REDDY
Advocate, Anaparthy